www.prajasakti.com

ప్రజాశక్తి

మంగళవారం 22 నవంబర్ 2022

5

కాకినాడ

రాష్ట్రస్థాయి సైన్స్ కాంగ్రెస్‌కు రుచిరా ఎంపిక

ప్రజాశక్తి - ధవళేశ్వరం

రాష్ట్ర స్థాయి సైన్స్ కాంగ్రెస్ పోటీలకు ధవళేశ్వరం కస్తూర్బా గాంధీ బాలిక ఉన్నత పాఠశాల ఏడో తరగతి విద్యార్థిని సూరిశెట్టి రుచిరా ఎంపికైంది. ఈనెల 19న జరిగిన నేషనల్ చిల్డ్రన్ సైన్స్ కాంగ్రెస్ జిల్లా స్థాయి ప్రాజెక్ట్ ప్రజెంటేషన్ పోటీల్లో విద్యార్థిని ప్రదర్శించిన 'సాలిడ్ లిక్విడ్ మేనేజ్‌మెంట్ ఇన్ విలేజెస్' ప్రాజెక్టుకు మొదటి స్థానం దక్కింది. దీంతో రాష్ట్ర స్థాయికి ఎంపికైంది. ఈ సందర్భంగా విద్యార్థిని సూరిశెట్టి రుచిరాను, గైడ్ టీచర్ టి.విజయజ్యోతిని హెచ్ఎం ఆర్.విజయ దుర్గ, సిబ్బంది, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

రుచిరను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

అదనపు భారం

ఎక్కువైన ఆన్ లైన్ పనులు - నెట్ రీఛార్జ్ సొమ్ము ఖర్చు వీరిపైనే..

- పని ఒత్తిడితో అంగన్‌వాడీలు సతమతం

ప్రజాశక్తి- కాకినాడ ప్రతినిధి

అంగన్‌వాడీలపై పని ఒత్తిడి పెరగడంతో పాటు రోజురోజుకీ భారాలు ఎక్కువ వుతున్నాయి. పిల్లలు, గర్భిణులు, బాలింతల వివరాలు, పోషకాహారం పంపిణీ, బాలామృతం, వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకంలో భాగంగా ఎంతమందికి లబ్ధి చేకూరిందనే వివరాలను ఏ రోజుకారోజు ఆన్ లైన్లో అప్ లోడ్ చేస్తున్నారు. దీని కోసం ప్రభుత్వం నాసిరకం సెల్ ఫోన్లను ఇటీవల పంపిణీ చేసింది. అయితే నెట్ రీఛార్జ్ భారం అంగన్వాడీలపై పడుతోంది.

కాకినాడ జిల్లా పరిధిలోని 10 ప్రాజెక్టుల్లో 1986 అంగన్‌వాడ కేంద్రాలున్నాయి. వీటి పరిధిలోని 16,43 మంది గర్భిణులు, 11,989 మంది బాలింతలు, 6నెలల నుంచి ఐదేళ్ల లోపు చిన్నారులు 1,06,949 మంది సేవలు పొందుతున్నారు. రికార్డుల నిర్వహణతో పని లేకుండా 2017 నుంచి స్మార్టు ఫోన్ల ద్వారా అన్ని వివరాలు అందులో నిక్షిప్తం చేస్తున్నారు. ప్రతి రోజూ ప్రీ స్కూల్ డేటా, డోర్ సందర్శన ఫోటోలు, వివరాలు,బరువులు, ఎత్తు డేటా, టీకాలను వేసిన డేటా,వి విధ సర్వేలను కూడా ఆన్ లైన్ లోనే చేస్తున్నారు.

నెలకు రూ.300 పైనే భారం

ఫోన్లు ఇచ్చినా నెలకు కేవలం 2 జీబీ డేటా మాత్రమే వస్తుంది. ప్రభుత్వం ఇచ్చే డేటా సరిపోక నెలనెలా అదనపు నెట్ చార్జీల కోసం భారం మోయాల్సి వస్తోందని కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నెలకు కనీసంగా రూ.300 ఖర్చు చేస్తేనే అధికారులు అడిగిన డేటా అప్ డేట్ చేయాడానికి వీలు అవుతుందని వర్కర్లు తెలిపారు. గర్భిణులు, బాలింతలు భోజనాలు చేసేవి రోజుకి 5 ఫోటోలు ఆన్ లైన్ లో అప్ లోడ్ చేయాలి. అలాగే అవే ఫోటోలను అధికారులకు వాట్సాప్ పెట్టాలి. పిల్లల బరువు, ఎత్తు నెల నెలా కొలిచి పెట్టాలి.నెలలో రెండు సార్లు ఇమ్యునైజేషన్ వివరాలు అప్ లోడ్ చేయాలి.రక్త హీనంత ఉన్న గర్భిణీలు, బాలింతలు, బరువు తక్కువ ఉన్న పిల్లలు ఫోటోలను ఎప్పటికప్పుడు యాప్‌లో పొందు పరచాలి. వైఎస్సార్ సంపూర్ణ పోషన్, పోషణ ట్రాకర్‌ల యాప్‌ల ద్వారా అనేక రకాల వివరాలను నమోదు చేయాల్సి వస్తుంది. ప్రభుత్వం ఇస్తున్న డేటాతో నెట్ పనిచేయకపోవడంతో వివిధ నెట్వర్క్‌ల ద్వారా రీఛార్జ్ చేయించుకుని పనిచేయాల్సి వస్తుందని అంగన్‌వాడీ లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం చెప్పిన పనులు చేయకపోతే జీతాలు కట్ చేస్తామని అధికారుల నుంచి బెదిరింపులు వస్తున్నాయని చెబుతున్నారు.

యాప్‌ల భారం ఎక్కువైంది

ప్రస్తుతం యాప్ ల పని భారం ఎక్కువగా ఉంది. వైఎస్సార్ సంపూర్ణ యాప్, పోషణ ట్రాకర్ వంటి యాప్ లలో వివరాలు నమోదు చేయాలంటే ప్రభుత్వం ఇస్తున్న డేటా సరిపోవడం లేదు అదనంగా కొంత సొమ్ములు వెచ్చించి నెట్ రీఛార్జ్ చేసుకుంటున్నాం. ప్రభుత్వం అంగన్వాడీలపై భారాలు లేకుండా చూడాలి.

ఇ. చంద్రావతి, జిల్లా ప్రధాన కార్యదర్శి
ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్

అదనంగా ఖర్చు చేస్తున్నాం

ప్రతి నెల 10వ తేదీ వరకు యాప్‌లో వివరాలను ఎక్కువగా నమోదు చేయాల్సి వస్తుంది. నెట్ రీఛార్జ్ భారం మోయలేక పోతున్నాం. ఇప్పటికే ఇస్తున్న అరకొర జీతాలు సరిపోవడం లేదు.

బి. విజయ లక్ష్మి, ఉండూరు, సామర్లకోట రూరల్ ప్రాజెక్టు

రైతుల గుండెల్లో వాయుగుండం

- ధాన్యం కొనుగోళ్లలో రైతులను వేధిస్తున్న నిబంధనలు

జి.మేడపాడు రోడ్డులో పంట పొలాల్లోనే బరకాలు కప్పివున్న ధాన్యం రాశులు

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

గత రెండు రోజులుగా వాయుగుండంతో భారీ వర్షాల హెచ్చరికలతో తమ చేతికి అందిన పంట నోటికి అందుతుందా? లేదోనని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఓ వైపు రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్లలో నిబంధనల మార్పు, వాయు గుండం వర్షాల హెచ్చరికల నేపథ్యంలో తమ ధాన్యం చేతికి అందుతుందా లేదా అని రైతులు బెంబేలెత్తుతున్నారు. మండలంలో తొలుత వేట్లపాలెం, జిమేడపాడు, పెదబ్రహ్మదేవం గ్రామంలో తొలి విడతగా ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించారు. ఆన్‌లైన్ ప్రక్రియ పూర్తి చేసుకుని ధాన్యం కొనుగోలు కేంద్రానికి తరలించడానికి వర్షాల వల్ల ఇబ్బందులు ఎదురవుతాయని రైతులు అంటున్నారు. మిల్లర్లు సంచులు సకాలంలో ఆర్‌బికెలకు ఇవ్వడంలో జాప్యం చెయ్యడం వల్ల సంచులు లేకపోవడంతో ధాన్యం పట్టుబడికి కూడా అంతరాయం ఏర్పడుతోందంటున్నారు. ప్రస్తుతం రైతులు నూర్పిడి చేసిన ధాన్యం రాశులను వర్షాలకు తడవకుండా ఎక్కడివి అక్కడే ప్లాస్టిక్ బరకాలతో కప్పి కాపలా కాస్తున్నారు.

ముమ్మరంగా వరి నూర్పులు

ప్రజాశక్తి- రౌతులపూడి

బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం కారణంగా మండలంలోని పలుచోట్ల వరి కోతలు జరిగిన ప్రాంతాల్లో రైతులు ఆందోళన చెందుతున్నారు. చేతికి వచ్చిన పంటను ఒబిడ్డి చేసుకు నేందుకు రైతులు పరుగులు తీస్తున్నారు. మండలంలోని ఎం.చామ వరం, పి.చామవరం, శృంగవరం, బంగారయ్య పేట గ్రామాలలో గత మూడు రోజులు వరికోతల ప్రారంభించారు. వాయుగుండం ప్రభావంతో ఆందోళనతో రైతులు సోమవారం ముందస్తు నూర్పుల పనులు చేపట్టారు.

బంగారయ్య పేటలో వరి నూర్పులు చేస్తున్న రైతులు

కాంట్రాక్టర్ చర్యలతో రైతులకు నష్టం

ప్రజాశక్తి - కాజులూరు

కాంట్రాక్టర్ చర్యలతో కౌలు రైతులకు తీవ్ర నష్టం జరిగిందని రైతులు, కౌలు రైతులు ఆరోపించారు. మండలంలోని కాజులూరు, శీల, మొగలిపాలెం వెంబడి ఉన్న పంట కాలువలు, ఊటకాల్వలలో కాంట్రాక్టర్ గుర్రపు డెక్కను తొలగించేందుకు మనుషులతో తీయించకుండా గుర్రపు డెక్క కలుపు నివారించే మందులు వాడి, మూడు రోజుల క్రితం ఆధునిక యంత్రాలతో చేయించడంతో ఆ కాలువల వెంబడి ఉన్న పంట పొలాలు సుమారు 200 ఎకరాల్లో పంట నష్టం వాటిల్లిందని ఆ పొలాల రైతులు యాల కృష్ణారావు, అల్లాడి మణికంఠ, వెలుగుబంట్ల సత్య నారాయణ, కాదా వెంకట సుబ్బారావు, పడాల పెదకాపు ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి పంట నష్టాన్ని అంచనా వేసి రైతులను, కౌలు రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు.

కాంట్రాక్టర్ నిర్లక్ష్యం చర్యల వల్ల కాజులూరులో ఎండిపోయిన వరి పంటను చూపుతున్న రైతు

సమస్యలు తెలుసుకునేందుకే గడప గడపకూ..

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా కాకినాడ సిటీ ఎంఎల్ఎ ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి సోమవారం 18వ డివిజన్‌లో మరిడమ్మపేట పరిధిలోని మైలవారివీధి, బొడ్డువారివీధి, ఆదంవారివీధి ప్రాంతాల్లో ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలు తెలుసుకుంటూ ప్రభుత్వం అందించిన లబ్ధిని ప్రజలకు వివరించారు. కౌడ ఛైర్‌పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తికుమార్, మాజీ మేయర్ సుంకర శివప్రసన్నసాగర్, కార్పొరేషన్ కమిషనర్ కె.రమేష్‌తోపాటు పలువురు మాజీ కార్పొరేటర్లు, నాయకులు, అధికారులు ఆయనవెంట ఉన్నారు. ఈ సందర్భంగా ఆ ప్రాంతంలోని ప్రజలు ఎంఎల్ఎ ద్వారంపూడి దష్టికి తీసుకొచ్చిన సమస్యలను అక్కడే ఉన్న అధికారులతో మాట్లాడి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ద్వారంపూడి మాట్లాడుతూ 18ఎ సచివాలయ పరిధిలో ఇచ్చిన మాట ప్రకారం ప్రతీ ఒక్క హామీని అమలు చేశామన్నారు. మరో వారం పది రోజుల్లో సోలార్‌లైట్లను ఏర్పాటు చేయడంతోపాటు ఇతర సమస్యలను కూడా పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు చవ్వాకుల రాంబాబు, నల్లబిల్లి సుజాత, నందం, క్ర్రి శైలజ, కొప్పనాతి సత్యనారాయణ, సూపర్‌బజార్ వైస్ ఛైర్మన్ వరిపల్లి కష్ణవేణి,, మాజీ డిప్యూటీ మేయర్ పసుపులేటి వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న ఎంఎల్ఎ చంద్రశేఖరరెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ కమలకుమారి

ఎంఎస్ఎన్‌లో మతసామరస్య వారోత్సవాలు

ప్రజాశక్తి - కాకినాడరూరల్

అచ్చంపేట జంక్షన్ ఆదికవి నన్నయ యూనివర్సిటీ, ఎంఎస్ఎన్ అండ్ క్యాంపస్లో కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న మతసామరస్య వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఆల్ ఇండియా ఉమెన్స్ కౌన్సిల్, ఆదికవి నన్నయ యూనివర్సిటీ, ఎంఎస్ఎన్ క్యాంపస్ సంయుక్తంగా నిర్వహించిన కార్యక్ర మాన్ని క్యాంపస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.కమల కుమారి ప్రారంభించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ ఐ.డి.రావు ప్రస్తుత సమాజంలో ఉన్న మతపరమైన విభేదాలు సమాజంపై చూపే దుష్ప్రభావంపై వివరించి, దానిని ఏ విధంగా నిర్మూలించాలనే విషయాలపై విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో ఏఐడబ్ల్యుసి కార్యదర్శి భానుమతి, కోశాధికారి పద్మజ, ప్రొఫెసర్ ఎస్.ప్రశాంత్ డాక్టర్ ఎం.పోచయ్య, క్యాంపస్ ఉమెన్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ కె.అనిల్ అంబిక, అధ్యాపకులు, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

శైలజరావుకు గురు స్పందన పురస్కారం

ప్రజాశక్తి - గండేపల్లి

సూరంపాలెం ఆదిత్య బిజినెస్ స్కూల్ డిగ్రీ కళాశాల నందు అసోసియేట్ ప్రొఫెసర్ కె.శైలజారావుకు స్పందన ఇదా ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఇటీవల నిర్వహించిన ఉమ్మడి గోదావరి జిల్లాల ఉపాధ్యాయుల సదస్సులో 'గురు స్పందన" పురస్కారంతో సత్కరించింది. ఆదిత్య విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఎన్. శేషారెడ్డి స్పందన ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ ఇదా శామ్యూల్ రెడ్డి, రాజమహేంద్రవరం జైళ్ల శాఖ సూపరింటెం డెంట్ ఎస్.రాజారావుల నుంచి ఈ అవార్డు శైలజారావు అందుకున్నారు ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ సంజయ్ కుమార్, డైరెక్టర్ డాక్టర్ ఎన్. సుగుణారెడ్డి, క్యాంపస్ డైరెక్టర్ డాక్టర్ మేడపాటి శ్రీనివాస్ రెడ్డి, శైలజారావుకు అభినందనలు తెలియజేశారు.

మెనూ మార్పుపై పునరాలోచించాలి

మధ్యాహ్నం భోజనం కార్మిక సంఘం డిమాండ్

ప్రజాశక్తి - పెద్దాపురం

రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల్లో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజనం పథకంలో మెనూ మార్పును పునరాలోచించాలని కోరుతూ సోమవారం పెద్దాపురం మండల మిడ్ డే మీల్స్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో ఆర్‌డిఒ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మెనూలో కొత్తరకం ఆహార పదార్థాలను ప్రవేశ పెట్టడం వల్ల విద్యార్థుల్లో అధిక శాతం మంది కడుపునిండా భోజనం చేయడం లేదన్నారు. దీంతో భోజనం చేసే వారి సంఖ్య తగ్గిపోతోందన్నారు. ప్రస్తుతం నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరుగుతున్నాయని, ప్రభుత్వం ప్రకటించిన మెనూతో ఈ ఆహార పదార్థాలు అందించటం కష్టంగా ఉందన్నారు. మెనూ చార్జీ రూ.20లకు పెంచాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు కరక సుబ్బలక్ష్మి, మేడిశెట్టి వెంకట కుమారి, బి లక్ష్మి, యు.నాగమణి, రాణి, గాడి సత్యవతి, కరక లక్ష్మి, ముప్పన అనసూయ, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న యూనియన్ నాయకులు

స్పందనలో విజ్ఞప్తులను స్వీకరిస్తున్న డిఆర్ఓ కె శ్రీధర్ రెడ్డి

స్పందనకు 237 అర్జీలు

ప్రజాశక్తి - కాకినాడ

కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన జిల్లాస్థాయి ప్రజా విజ్ఞాపనల స్వీకరణ, స్పందన కార్యక్రమంలో 237 అర్జీలను స్వీకరించారు. జిల్లా రెవెన్యూ అధికారి కె.శ్రీధర్ రెడ్డి, బీసీ కార్పొరేషన్ ఈడీ ఎస్.వి.ఎస్ సుబ్బలక్ష్మి, కెఎస్ఈజెడ్ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ కె.మనోరమ, డీఆర్డీఏ పీడీ కె.శ్రీరమణిలతో కలిసి ప్రజల నుంచి విజ్ఞాపనలను స్వీకరించారు. ఈ సందర్భంగా డీఆర్వో శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ స్పందన కార్యక్రమంలో అందిన అర్జీలపై అధికారులు ప్రత్యేకంగా దష్టిసారించి గడువులోపు పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారులు, కలెక్టరేట్ సెక్షన్ల అధికారులు పాల్గొన్నారు.

పి.ఆర్.కాలేజీ ప్రిన్సిపాల్ తిరుపాణ్యాన్ని సన్మానిస్తున్న పూర్వవిద్యార్థులు

విద్యాదాత పిఠాపురం మహారాజా

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

విద్యా దాత పిఠాపురం మహారాజా అని పి.ఆర్. కళాశాల ప్రిన్సిపాల్ బి.వి. తిరుపాణ్యం అన్నారు. కళాశాల నుండి విద్య నభ్యసించిన అనేక మంది జాతీయ అంతర్జాతీయ స్థాయిలో వారి ప్రతిభను చాటుతూ కళాశాలకు కీర్తిప్రతిష్టలు తీసుకొచ్చారన్నారు. సోమవారం ఉదయం కళాశాల ప్రిన్సిపాల్ చాంబర్ 1965-68 బ్యాచ్ బిఎస్సీ (బిజెడిసి) విద్యార్థులు బృందం ప్రిన్సిపాల్‌ను కలిసి ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లా డుతూ అపూర్వ విద్యార్థుల సమ్మేళనంగా ఈ బాచ్‌ను కొని యాడారు. ఈ కళాశాల ప్రిన్సిపాల్‌గా తాను బాధ్యతలు చేపట్టడం భాగ్యంగా భావిస్తున్నానని, పిఠాపురం రాజా వంటి గొప్ప వ్యక్తి విద్యాసంస్థ నెలకొల్పడం, ఇక్కడ చదువుకున్న విద్యార్థులందరూ సమాజ సేవతో పాటు విద్యాసేవ చేస్తూ వారి సామాజిక బాధ్యతను నెరవేర్చుకోవడం గొప్ప విషయమన్నారు. డిసెంబర్ 17న జరిగే కళాశాల పూర్వ విద్యార్థుల సమావేశానికి తామంతా హాజరై మరిన్ని సూచనలు ఇవ్వాల్సిందిగా విజ్ఞప్తి చేసారు. పూర్వ విద్యార్థి, స్టేట్ బ్యాంక్ విశ్రాంత అధికారి కొంగర వేంకటేశ్వర రావు మాట్లాడుతూ ఏడు పదులు దాటిన వారి నుండి తొమ్మిది పదుల వరకు వయసున్న తమ మిత్ర బృందం పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని నిర్వహించుకోవడం ద్వారా కళాశాల తీపి జ్ఞాపకాలను మరొకసారి జ్ఞప్తికి తెచ్చుకున్నామన్నారు. ఈ సమ్మేళనంలో 40మంది పూర్వ విద్యార్థులం హాజరయ్యామని వివరించారు. కార్యక్రమంలో కాలేజి వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ డి.చన్నారావు, బళ్ళ జగన్నాథం, పి.వి.రమణ, కోలి ప్రసాద్, అవసరాల రామసుసేన్ (అమెరికా) పాల్గొన్నారు. తొలుత కీ.శే. సహ విద్యార్థులను సమావేశంలో స్మరించుకుంటూ శ్రద్ధాంజలి ఘటించారు .

అధికారుల నుంచి సమాధానం తీసుకుంటున్న కమిషనర్ రమేష్

స్పందన అర్జీలకు తక్షణ పరిష్కారం

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

కాకినాడ నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం స్పందనలో కార్పొరేషన్ కమిషనర్ కె.రమేష్ ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. కమిషనర్ మాట్లాడుతూ ఆర్థికపరమైన, కోర్టు వివాదాలు మినహా ప్రజల నుంచి వచ్చిన వినతులను వేగవంతంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎడిసి సిహెచ్ నాగనరసింహారావు, మేనేజర్ క్ర్రి సత్యనారాయణ, టిపిఆర్ఓ కృష్ణమోహన్, అధికారులు పాల్గొన్నారు.

మత్స్యకారుల అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి - ఏలేశ్వరం

మత్స్యకారుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తున్నదని ప్రత్తిపాడు ఎంఎల్ఎ పర్వత పూర్ణచంద్ర ప్రసాద్ అన్నారు. ప్రపంచ మత్స్య దినోత్సవం పురస్కరించుకొని ఏలేరు రిజర్వాయర్లో వివిధ మేలు జాతికి చెందిన 8 లక్షల చేప పిల్లలను ఆయన సోమవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ మత్స్యకారులు సంఘాలుగా ఏర్పడి ప్రభుత్వం వద్ద రిజిస్ట్రేషన్ చేయించుకోవడం ద్వారా వివిధ పథకాలను పొందే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు శిడగం వెంకటేశ్వర రావు, కౌన్సిలర్లు మూది నారాయణస్వామి, తొండారపు రాంబాబు, వాగు బలరాం మత్స్యశాఖ సహాయ సంచాలకులు కే శ్రావణ కుమారి, అభివృద్ధి అధికారులు కె.రామకష్ణ, కె.ప్రకాశరావు, ఆర్ నూకరాజు, మత్స్యకార సహకార సంఘ నాయకులు ఉన్నారు.

ఏలేరు రిజర్వాయర్ చేప పిల్లలను విడుదల చేస్తున్న ఎంఎల్ఎ పర్వత

కార్టూన్‘నిజం’

మీ సమస్యల్ని వినకుండా పెడచెవిన పెట్టడం కాదయ్యా... 'సారు'కి వినికిడి సమస్య..!!!

మత్స్యకారులను ప్రభుత్వమే ఆదుకోవాలి

- మత్స్యకార కార్మిక సంఘం

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

మత్స్యకారుల సమస్యలను తెలుసుకుని ప్రభుత్వమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఏపీ మత్స్యకార కార్మిక సంఘం డిమాండ్ చేసింది. మత్స్యకార దినోత్సవం పురస్కరించుకొని కేంద్ర వర్కింగ్ కమిటీ సభ్యులు చెక్కా రమణి స్థానిక కచేరి పేట నందు జరిగిన సమావేశంలో మాట్లాడారు. మత్స్యకారులు నివసించే ప్రాంతాల్లో నేటికీ మౌలిక సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని అన్నారు. మత్స్యకార పిల్లలు విద్యను అందుకునే స్థితిలో లేరని, దీనికి ప్రభుత్వాలుఎటువంటి చర్యలు చేపట్టడం లేదని, వారిలో అవగాహన తీసుకొచ్చే ఏర్పాట్లు ఏమీ జరగలేదని ,ఆవేదన వ్యక్తం చేశారు. వారికి ఉపాధి నష్టం వాటిల్లిందని దానికి ప్రత్యామ్నా యంగా ప్రభుత్వం ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. మత్స్యకారుల సంక్షేమానికి దెబ్బతీసే నూతన జీవోలను 217, ఆక్వా హబ్బులు వంటివి వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బొడ్డు రాజు , రవి, కుమారి, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

వైసిపి పాలనలో మత్స్యకారులకు అన్యాయం

ప్రజాశక్తి - కాకినాడ

వైసిపి పాలనలో ప్రభుత్వం మత్స్యకారులకు అన్యాయం చేశారని, మత్స్యకారు లను నమ్మించి మోసం చేసిన చరిత్ర హీనుడిగా జగన్మోహన్ రెడ్డి మిగిలిపోతాడని కాకినాడ సిటీ మాజీ ఎంఎల్ఎ వనమాడి కొండబాబు విమర్శించారు. ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా జిల్లా మత్స్యశాఖ అధికారి కార్యాలయం ఏటుమొగలో నాడు తెలుగుదేశం ప్రభుత్వం మత్స్యకారులకు అందించిన సంక్షేమ పథకాలను నేడు జగన్మోహన్ రెడ్డి మత్స్యకారులు ఏ విధంగా మోసం చేస్తున్నాడో వివరిస్తూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి మత్స్యకారులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో మత్స్యకారుల సంక్షేమానికి అనేక పథకాలు ఏర్పాటు చేసి బోట్లు, ఇంజిన్లు, వలలు, జి.పి.ఎస్, యు హెచ్ ఎఫ్, డాట్స్ కమ్యూనికేషన్ పరికరాలు, 2 వీలర్స్, 4 వీలర్స్ వాహనాలు సబ్సిడీ కల్పించామని, వేట సమయంలో ప్రమాద బారిన పడిన మత్స్యకారులకు ప్రమాద బీమా అందించామని, ఫిషర్మెన్ కో-ఆపరేటివ్ సొసైటీలకు ఆర్థిక సహాయం, మత్స్యకారులకు సంబంధించిన చెరువులు నిర్వహణకు ఆర్థిక సహాయం అందించామన్నారు. నేడు వైసిపి ప్రభుత్వం పెరిగిన డీజిల్ రేట్లు ప్రకారం ఆయిల్ సబ్సిడీ అందించడం లేదన్నారు. గతంలో వేట నిషేధ సమయంలో ప్రతి మత్స్యకారుడుకు ఆర్థిక సహాయం అందించగా నేడు వాటిలో కూడా పలు కారణాలు చూపి అనేక లబ్ధిదారులను తొలగించి కొంతమందికే వేట నిషేధ సహాయం అందిస్తున్నా రన్నారు. మత్స్యకారులకు సంబంధించిన చెరువులను దోచుకోవడానికి 217 జీ.వో. తీసుకొచ్చి బడా వ్యాపారస్తులుకు అందించడానికి కుట్రలు పన్నుతున్నా రన్నారు. కాకినాడ నగరంలో జిల్లా మత్స్య శాఖ కార్యాలయం ఉండి కూడా ప్రపంచ మత్స్యకారుల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించలేని దుస్థితిలో అధికారులు ప్రజాప్రతినిధులు ఉన్నారని విమర్శించారు. కార్యక్రమంలో టిడిపి నగర అధ్యక్షుడు మల్లిపూడి వీరు, కాకినాడ పార్లమెంటరీ మత్స్య సాధికార కన్వీనర్ కోడా రమణ, మత్స్యకారు నాయకులు చింతా పేరాజు, సంఘాని నాగేశ్వరరావు, తుమ్మల రమేష్, ఓలేటి గిరి, పంతాడు రాజు, తుమ్మల కొండలరావు, ఎరుపిల్లి రాము, కామాడి సుబ్బారావు, అరదాడి శివ, ముగు రాజు, జోడిపిల్లి సతీష్, అంగాడి దుర్గారావు, పొన్నాడి లోకేష్ వర్మ, వనమాడి ధర్మారావు, ఎరిపిల్లి అబ్బాయి తదితరులు పాల్గొన్నారు.

జిల్లా మత్స్యశాఖ కార్యాలయం వద్ద మాజీ ఎంఎల్ఎ కొండబాబుతో మత్స్యకారుల నిరసన

అన్నసంతర్పణలో పాల్గొన్న యాత్రికులు

కిటకిటలాడిన భీమేశ్వరాలయం

ప్రజాశక్తి - సామర్లకోట

కార్తీక మాసం చివరి సోమవారం రోజు కావడంతో సోమవారం పంచారామ క్షేత్రమైన సామర్లకోట శ్రీ కుమార రామ భీమేశ్వరాలయం యాత్రికులతో కిటకిటలాడింది. తెల్లవారుజాము నుంచి వేల సంఖ్యలో యాత్రికులు క్యూ లైన్‌లలో స్వామిని దర్శించుకున్నారు. దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నసంతర్పణలో వేలమంది యాత్రికులు పాల్గొన్నారు. ఆలయ అధికారి డి. నాగమల్లేశ్వర రావు, ధర్మకర్తల మండలి చైర్మన్ మట్టపల్లి రమేష్ బాబుల పర్యవేక్షణలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

ఆదిత్య విద్యార్థులతో మాట్లాడుతున్న డాక్టర్ మోహన్‌రెడ్డి

ఆదిత్య విద్యార్ధులతో మోహన్‌రెడ్డి ముఖాముఖి

ప్రజాశక్తి - గండేపల్లి

ఆదిత్య విద్యార్థులతో ఫైర్‌సైడ్ చాట్‌లో సైయంట్ (ఇన్ఫోటెక్) వ్యవస్థాపకులు, చైర్మన్ డాక్టర్ బి.వి.ఆర్.మోహన్ రెడ్డి తమ అనుభవాలను విలువైన సూచనలు సలహాలను అందించారు. విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇస్తూ తన జీవితంలో ఎదుర్కొన్న సవాళ్ళను వాటిని అధిగమించి విజయపథంలో పయనించిన క్రమాన్ని వివరించారు. కార్యక్రమంలో ఆదిత్య విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఎన్. శేషారెడ్డి, వైస్ చైర్మన్ డాక్టర్ ఎన్. సతీష్ రెడ్డి, ప్రిన్సిపాల్‌లు డాక్టర్ ఎం. శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ ఆదిరెడ్డి రమేష్, డాక్టర్ డోలా సంజయ్ సుబ్రహ్మణ్యం, వివిధ విభాగాల డీన్ లు, విభాగాధిపతులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో డాక్టర్ మోహన్ రెడ్డిని ఆదిత్య యాజమాన్యం సత్కరించింది.

రాష్ట్రస్థాయి పోటీలకు శ్రీనివాస్ ఎంపిక

ప్రజాశక్తి - కాజులూరు

శ్రీనివాస్‌తో పిడి సునీల్ కుమార్

రాష్ట్రస్థాయి పోటీలకు గొల్లపాలెం జడ్‌పి పాఠశాల విద్యార్థి ఎంపికయ్యారని హెచ్‌ఎం కె.వెంకటలక్ష్మి సోమవారం తెలిపారు. ఉమ్మడి జిల్లా కేంద్రమైన కాకినాడ డి.ఎస్.ఎ స్టేడియంలో అథ్లెటిక్స్ విభాగంలో తమ పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థి చెక్క శ్రీనివాస్ షార్ట్‌పుట్ విభాగంలో రజిత పథకం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకి ఎంపికైనట్లు ఆమె తెలిపారు. డిసెంబర్‌లో శ్రీకాకుళం జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని ఆమె తెలిపారు. కార్యక్రమంలో పిడి సునీల్ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ముగిసిన కబడ్డీ పోటీలు

ప్రజాశక్తి - గండేపల్లి

గండేపల్లి మండలం పి నాయకంపల్లి గ్రామంలో కీర్తిశేషులు మలిరెడ్డి పాపారావు, చినబాబుల జ్ఞాపకార్థం కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఐదు రోజుల నుంచి జరుగుతున్న కబడ్డీ పోటీలు ఆదివారం అర్ధరాత్రితో ముగిశాయి. పి.నాయకంపల్లి సర్పంచ్ మలిరెడ్డి అన్నపూర్ణ తనయుడు వైసిపి యువ నాయకులు మలిరెడ్డి పాపారావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ పోటీలు ఐదు రోజులపాటు ఉత్కంఠభరితంగా జరిగాయి. సోమవారం తెల్లవారు జాము వరకు జరిగిన ఈ పోటీలలో పి.నాయకంపల్లి, కె నాయకంపల్లి జట్లు ఫైన ల్స్‌కు చేరుకున్నాయి. అర్ధరాత్రి దాటి సోమవారం తెల్లవారుజాము వరకు ఈ ఫైనల్స్‌లో పి. నాయకంపల్లి జట్టు విజయం సాధించింది. ప్రథమ స్థానంలో గెలుపొందిన పి.నాయకంపల్లి జట్టుకు రూ.పదివేలు, షీల్డ్, ద్వితీయ స్థానంలో గెలుపొందిన కె.నాయకంపల్లి జట్టుకు రూ.ఆరువేలు, షీల్డ్ ను మలిరెడ్డి పాపారావు అందజేశారు.

కాళ్లు కోల్పోయిన బాలుడికి ఆర్థిక సాయం

కెటిసి విద్యాసంస్థల చైర్మన్ ప్రవీణ్ చక్రవర్తి

ప్రజాశక్తి - కాకినాడరూరల్

చికిత్స పొందుతున్న బాలుడు

తాళ్లపూడి మండలం పైడిమెట్టలో ఈనెల 12న విద్యుదాఘాతంతో రెండు కాళ్లు కోల్పోయి ప్రాణాపాయ స్థితిలో ఉన్న బాలుడు జొన్నకూటి దర్శిత్ కుటుంబ సభ్యులకు కెటిసి విద్యాసంస్థల అధినేత ప్రవీణ్ చక్రవర్తి ఆర్థిక సహాయం అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ విషయం తెలిసి మానవతా దృక్పథంతో బాలుడు దర్శిత్ కాళ్లకి ప్లాస్టిక్ సర్జరీ వైద్య ఖర్చులు నిమిత్తం పదివేల రూపాయలను కేటీసీ విద్యాసంస్థల ద్వారా అందించామన్నారు. తదుపరి మెడికల్ ఖర్చుల నిమిత్తం ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా అందజేస్తానని ఆయన తెలిపారు. మరి కొంతమంది జర్నలిస్టులు కూడా బాలుడి వైద్య ఖర్చు నిమిత్తం విరాళాలు అందజేశారు.

పలు కుటుంబాలకు వరుపుల పరామర్శ

ప్రజాశక్తి -రౌతులపూడి

మండలంలోని బలరామపురం గ్రామంలో ప్రతిపాడు నియోజవర్గ టిడిపి ఇన్చార్జి వరుపుల రాజా సోమవారం పర్యటించారు. ఇటీవల వేర్వేరు ప్రమాదాల్లో గాయపడి చికిత్స పొందుతున్న తోట దొరబాబు, బాలేపల్లి సంతోష్ కుమార్, కోటిపల్లి దుర్గలను రాజా పరామర్శించారు ముందుగా ములగపూడి గ్రామంలో టిడిపి మండల అధ్యక్షులు, సర్పంచ్ తమరాన సత్యనారాయణ, ఎంపీటీసీ సభ్యులు యామల సురేష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన వెంట ఎంపిటిసి సోమ రౌతు రవి, మాజీ ఎంపీపీ భాస్కర్ బాబు, శంఖవరం మండలం టిడిపి అధ్యక్షులు బద్ది రామారావు, ఎస్.చంద్రమౌళి, పైలనాయుడు తదితరులు ఉన్నారు.

నేడు స్థాయీ సంఘాల సమావేశం

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

ఉమ్మడి జిల్లా పరిషత్ కార్యాలయంలో ఏడు స్థాయి సంఘాల సమావేశం జిల్లా పరిషత్ చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు , సీఈవో ఎన్‌వి సత్య నారాయణ తెలిపారు. కార్యక్రమానికి ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా అధికారులందరూ పాల్గొనడంతో పాటుగా, ఏడు స్థాయి సంఘాల్లో సభ్యులుగా ఉన్న జడ్‌పిటిసిలు, ఇతర అధికారులు పాల్గొంటారని తెలిపారు.

ఫ్యామిలీ డాక్టర్ శిబిరాన్ని ప్రారంభిస్తున్న జగ్గంపేట ఉప సర్పంచ్ బండారు రాజా

ఫ్యామిలీ డాక్టర్ ప్రారంభం

ప్రజాశక్తి - జగ్గంపేట

మండలం సీతానగరంలో ఫ్యామిలీ డాక్టర్ పథకాన్ని సోమవారం జగ్గంపేట పంచాయతీ ఉప సర్పంచ్ బండారు రాజా ప్రారంభించారు. రాజపూడి పిహెచ్‌సి వైద్యాధికారిణి డాక్టర్ గౌతమి ఆధ్వర్యంలో వైద్య సేవలు అందజేశారు. వివిధ దీర్ఘకాల వ్యాధులతో బాధపడుతున్న వారికి పరీక్షలు నిర్వహించారు. ఉపసర్పంచ్ బండారు రాజా మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సిహెచ్‌ఓ శర్మ, వైసిపి నాయకులు బచ్చుల సుధీర్, కుదప మురళి, సత్యనారాయణ పాల్గొన్నారు.

సత్యవతి మృతికి సిపిఎం సంతాపం

ప్రజాశక్తి - కాకినాడ

మహిళా నాయకురాలు గుత్తుల సత్యవతి మృతికి సిపిఎం జిల్లా కన్వీనర్ ఎం.రాజశేఖర్ సంతాపం వ్యక్తం చేశారు. ఐద్వా నాయకు రాలిగా, సిపిఎం సభ్యులుగా గుత్తుల సత్యవతి పని చేశారని, అన్ని కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొనే వారని తెలిపారు. ఆమె మృతికి వారి కుటుంబ సభ్యులకు తన సానుభూతిని తెలిపారు.

శ్మశాన వాటిక అభివృద్ధికి చర్యలు

ప్రజా శక్తి - అన్నవరం(తొండంగి)

తొండంగి మండలం చిన్నయ్య పాలెంలో శ్మశాన వాటిక అభివృద్ధికి చర్యలు చేపట్టినట్లు గ్రామ సర్పంచ్ పసుపులేటి పద్మ విజయ తెలిపారు. సోమవారం సర్పంచ్ విజయ మాట్లాడుతూ ముఖ్యంగా గత కొన్నేళ్లుగా రైల్వే గేట్ పక్కనే ఒక ఎకరం విస్తీర్ణం లో బురద, గతుకులు మయంగా ఉన్న ఈ స్మశాన వాటికను అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. గ్రామం మైనర్ పంచాయతీ వలన నిధుల లేమి ఉన్నదని, అందుకనే ఈ సమస్యను ఎంఎల్ఎ, మంత్రి రాజా దృష్టికి తేవడంతో స్మశాన వాటిక అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారని సర్పంచ్ పద్మ విజయ తెలిపారు.

చెకుముకి టెస్ట్‌లో విజేతలు

ప్రజాశక్తి - యానాం

జన విజ్ఞాన వేదిక నిర్వహిస్తున్న చెకుముకి సైన్స్ సంబరాల్లో భాగంగా యానాం బ్లాక్ స్థాయిలో 11 ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల టీములు పాల్గొన్నాయి. అందులో ప్రభుత్వ పాఠశాలల నుండి గిరియాంపేట పెరాంతలైవార్ కామారాజర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల టీము ప్రథమ స్థానం సాధించింది. ప్రైవేట్ పాఠశాలల నుండి నల్లం రెసిడెన్షియల్ కాన్సెప్ట్ హై స్కూల్ ప్రథమ స్థానం సాధించింది. ఆయా పాఠశాలల విజేతలకు, హెచ్‌ఎంలకు, ఉపాధ్యాయు లకు, అభినందనలు తెలుపుతూ, ఆ రెండు టీములు డిసెంబర్ 11వ తేదీన జరుగు జిల్లా స్థాయి సంబరాల పోటీల్లో పాల్గొంటాయని యానాం జనవిజ్ఞాన వేదిక కమిటీ అధ్యక్షుడు ఆనాల వీరభద్రరావు, ప్రధాన కార్యదర్శి మోహిబుల్లా ఖాన్, కె.వి.వి.సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు.

ఘనంగా అన్న సమారాధన

ప్రజాశక్తి -రౌతులపూడి

మండలంలోని శంగవరం. ఎం చా మవరం గ్రామాల మధ్యలో శ్రీ ఉమా వర్ధిని నాగలింగేశ్వర స్వామి ఆలయంలో కార్తీకమాసం చివరి సోమవారం కావడంతో యాత్రికులు భారీ సంఖ్యలో దర్శనాలు చేపట్టారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం అన్నదానం నిర్వహించారు. ములగపూడిలో సర్పంచ్ తమరాన సత్యనారాయణ ఆధ్వర్యంలో అన్నసామరాధన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల ప్రజలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు పంపిణీ చేస్తున్న హెచ్ అనురాధ

ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

సామర్లకోట మండలం వేట్లపాలెం శాఖ గ్రంథాలయంలో సోమవారం గ్రంథాలయ అధికారి పి విమలాదేవి అధ్యక్షతన వారోత్సవాల ముగింపు సభ నిర్వహించారు. ముఖ్య అతిథిగా జడ్‌పి హై స్కూల్ హెచ్‌ఎం పి. అనురాధ వివిధ పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు జి శివకుమారి, కే.భాను, గ్రంథాలయ అధికారి పి విమలాదేవి, విద్యార్థులు పాల్గొన్నారు.

జిఒ 52ను రద్దు చేయాలి

ప్రజాశక్తి -రౌతులపూడి

బోయ, వాల్మీకి, బెంతు, ఒరియాకు చెందిన కులాలను ఎస్టీ జాబితాలో చేర్చవద్దు అని అలాగే జీవో నెంబర్ 52 ను రద్దు చేయాలని కోరుతూ అఖిలభారత ఆదివాసి ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంటిమల సత్తిబాబు, వై.ఎల్లయ్య రాజు బృందం ఆధ్వర్యంలో సోమవారం డిప్యూటీ తహశీల్దార్ సత్యనారాయణకు వినతి పత్రం అందజేశారు.

కోడి పందేలపై పోలీసుల దాడి

ప్రజాశక్తి-నల్లజర్ల

మండలంలోని అనంతపల్లి శివారు పామాయిల్ తోటలో నిర్వహిస్తున్న కోడి పందేలపై పోలీసులు సోమవారం దాడి చేసి ఐదుగురిని అరెస్టు చేశారు. వారి నుంచి రూ.8,130 నగదు, రెండు కోళ్లు, రెండు కోడి కత్తులను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ అయ్యప్ప రెడ్డి తెలిపారు.

సివి రామన్‌కు ఘన నివాళి

ప్రజాశక్తి - తాళ్లపూడి

సివి.రామన్‌ని నేటి విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని రాగోలపల్లి ఎంపిపి హెచ్‌ఎం దున్నా దుర్గారావు అన్నారు. సివి రామన్ వర్ధంతి సందర్భంగా సోమవారం పాఠశాల ఆవరణలో రామన్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రామన్ జీవిత విశేషాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

వెలగదుర్రులో పవనన్న ప్రజా బాట

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

జెఎస్‌పి అధినేత పవన్‌కళ్యాణ్ పిలుపుమేరకు పవనన్న ప్రజా బాట కార్యక్రమాన్ని వెలగదుర్రులో ఆ పార్టీ మండల అధ్యక్షుడు వీరమళ్ల బాలాజీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ప్రియాసౌజన్య పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల ప్రజలపై పడుతున్న భారాలను వివరించారు. ఈ కార్యక్రమంలో కాకర్ల కరుణాకర్, జి.కొండలరావు, ఎన్.తాతాలు, జె.వినయ్, మాణిక్యం పాల్గొన్నారు.

75 మందికి వస్త్రదానం

ప్రజాశక్తి-నల్లజర్ల

మండలంలోని దూబచర్లలో సుబ్రహ్మణ్యేశ్వర ఆలయం వద్ద ఉప సర్పంచ్ కాసాని బాటయ్య ఆధ్వర్యంలో సోమవారం కార్తీక దీపోత్సవం నిర్వహించారు ఈ సందర్భంగా భజన సంఘాల భక్తులు 75 మందికి వస్త్రాలు దానం చేశారు. 35 మంది ప్రముఖులను సత్కరించారు. ముఖ్యఅతిథిగా వైసిపి నాయకులు మద్దిపాటి ప్రసాద్ హాజరై మాట్లాడారు. ప్రతి ఒక్కరూ సేవా భావాన్ని కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో నల్లజర్ల సొసైటీ చైర్మన్ కె.రమేష్, సర్పంచ్‌లు ఎ.సూర్యచంద్రరావు, టి.బాలయ్య, ఎస్ఐ అయ్యప్పరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

లారీ డ్రైవర్ మృతి

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

లారీలో నిద్రపోతూ డ్రైవర్ మృతి చెందాడు సామర్లకోట మండలం వేట్లపాలెం ఆదిలక్ష్మీ రైసు మిల్లు వద్దకు తెలంగాణ రాష్ట్రం ఖమ్మం జిల్లా పందులపల్లి గ్రామానికి చెందిన లారీ డ్రైవర్ పాగా ఏసు (48) సుమారు 3 రోజుల క్రితం ధాన్యం లోడుతో లారీతో వేట్లపాలెం వచ్చాడు. ఆదివారం రాత్రి లారీ అన్ లోడింగులో భాగంగా డ్రైవర్‌ను తలుపుకొట్టి లేపబోగా క్యాబిన్ నుంచి లేవలేదు. సోమవారం సామర్లకోట పోలీసుకు సమాచారం ఇవ్వగా, లారీ అద్దాలు తొలగించి చూడగా, అప్పటికే డ్రైవర్ మృతిచెందినట్లు గుర్తించారు. మృతుని బంధువులకు సమాచారం పోలీసులు అందించారు. సహజ మరణంగానే భావిస్తున్నారు. ఈ మేరకు మృతుని బంధువులకు సమాచారం అందించి, మృతదేహాన్ని భద్రపర్చినట్లు సామర్లకోట సిఐ దుర్గాప్రసాద్ చెప్పారు. ఇంకా ఎటువంటి కేసు నమోదు చెయ్యలేదని సిఐ వివరించారు. మృతుని బంధువులు వచ్చాక వారి నిర్ణయం ప్రకారం తదుపరి చర్యలు తీసుకునే అవకాశం ఉన్నట్లు సమాచారం.

వ్యక్తి అనుమానాస్పద మృతి

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం - సామర్లకోట రహదారిలోని విట్కర్ గర్ల్స్ హై స్కూల్ ఆవరణలో సోమ వారం వ్యక్తి మృతదేహన్ని పాఠశాల సిబ్బంది గుర్తించి పోలీసులకు సమాచా ˜మందించా రని పోలీసులు తెలిపారు. పెద్దాపురం సీఐ షేక్ అబ్దుల్ నబీ, ఎస్ఐ ఆర్ మురళీ మోహన్‌లు వెంటనే సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించగా చింతచెట్టు కింద పూర్తిగా పాడైపోయిన మృతదేహం కనిపించింద న్నారు. సుమారు 15 రోజుల క్రితం మృతిచెంది ఉండవచ్చు అని, మతుని వద్ద ఆధార్ కార్డు ఉండడంతో అతనిని సామర్లకోట మండలం మేడపాడు గ్రామానికి చెందిన పాటి త్రిమూర్తులుగా గుర్తించామ న్నారు. అతని కుటుంబ సభ్యులను రప్పించి విచారించగా చెట్లు లీజుకు తీసుకుని త్రిమూర్తులు కాయలు అమ్ముకుంటాడని, ఈ పాఠశాల ఆవరణలోని చింత చెట్లను కూడా లీజుకు తీసుకున్నాడని పోలీసులు తెలిపారు. ఇంటి నుండి 15 రోజుల క్రితం వెళ్లి తిరిగి రాలేదని కుటుంబ సభ్యులు తెలిపారన్నారు. చింత చెట్టు ఎక్కి కాయలు కోస్తున్న సమ యంలో పడిపోయి మరణించి ఉండ వచ్చని భావిస్తున్నామన్నారు. అతని కుమారుడు ప్రసాద్ ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశామన్నారు. మృతదేహానికి పోస్టుమార్టంకు తరలించినట్టు ఎస్ఐ ఆర్ మురళీమోహన్ తెలిపారు.

చోరీ కేసులో నిందితుల అరెస్ట్

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

పిల్లల్లో దొంగతనం చేసే ఇద్దరిని నేరస్తులను అరెస్ట్ చేసి రెండు మోటార్ సైకిల్‌తోపాటు మూడు లక్షల 50 వేలు చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నట్టు కాకినాడ క్రైమ్ డిఎస్పి ఎస్ రాంబాబు తెలిపారు. నగరంలోని రేచార్లపేటలో ఆగస్టు నెలలో పాత నేరస్తులైన బొద్దింకలు సాయి రామ్‌రెడ్డి, వల్లూరి రాజులను దొంగతనం కేసులో సిసిఎస్ ఎస్ఐలు టి.క్రాంతి కుమార్, మూర్తి, విజయ్, ఏఎస్ఐ గోవిందరావులు అదుపు లోకి తీసుకుని రిమాండ్‌కు పంపారు. ఈ సందర్భంగా సిసిఎస్ సిబ్బందిని జిల్లా ఎస్పి రవీంద్రనాథ్ బాబు అభినందించారు.

పోగొట్టుకున్న మొబైల్ అందజేత

ప్రజాశక్తి -చాగల్లు

చాగల్లుకు చెందిన ర్యాలీ శ్రీనివాస్ ఈనెల 20 బైకుపై వెళ్తుండగా పడిపోయింది. ఈ మేరకు పోలీస్ స్టేషన్‌లో సోమవారం ఫిర్యాదు చేశాడు. ఎస్ఐ సిహెచ్‌వి.రమేష్ ఫోనును గుర్తించి శ్రీనివాస్‌కు అందించారు. ఆయన మాట్లాడుతూ ఫోను పోయినా తిరిగి మనం పొందాలంటే క్రూక్ క్యాచర్ వంటి యాప్స్ వేసుకోవాలన్నారు. దీని వల్ల మొబైల్‌ను గుర్తించడం సులభతరమవుతుందన్నారు.

సారా కేసులో వ్యక్తి అరెస్టు

చాగల్లులో కొవ్వూరు ఎస్ఇబి సిబ్బంది సోమవారం నిర్వహించిన దాడుల్లో కోడి చిన్న రాజును అరెస్టు చేసి అతని నుంచి 10 లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నారు. నిందితుని రిమాండ్‌కు పంపామని ఎస్ఇబి సిఐ సత్యనారాయణ తెలిపారు.

ప్రకటన

మహారాజశ్రీ 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A. No. 618/22
in
O.S. No. 146/20

Between:
రవణం వేణుగోపాలరావు -వాది
AND
గుర్రం సుప్రియ -ప్రతివాది

పై నెంబర్ దావాలో శ్రీ కోర్టు వారు ప్రతివాదిని ది. 16-12-2022వ తేదీన ఉదయం గం॥లు 10.30 ని॥లకు స్వయంగా గాని, తమ తరుపు న్యాయవాది ద్వారా గాని సదరు పైన తెలిపిన కోర్టులో హాజరు అయ్యి పై నెంబరు దావాలో తమ తరపు ఆక్షేపణలు, వాదనలు దాఖలు చేసుకొనవలెను. లేని యెడల శ్రీ కోర్టు వారు ప్రతివాదికి వ్యతిరేకముగా తగిన ఉత్తర్వులు మంజూరు చేయబడునని ఇందుమూలముగా ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

ఉండ్రు ఫణేంద్ర లక్ష్మణరావు
వాది తరపున న్యాయవాది
అమలాపురం

మహారాజశ్రీ కాకినాడ 4వ అదనపు జిల్లా జడ్జివారి కోర్టులో
A.S. No. 300/2019

Between:
మహమ్మద్ హూర్జహాను వగైరా ...అప్లెంట్సు
మరియు
1) బచ్చల సూర్యప్రకాష్ Styling himself as Mohammed Ahmed, S/o. చంద్రయ్య, డో.నెం.2-52-11, 100 బిల్డింగ్స్ సెంటర్, కాకినాడ.
2) బచ్చల మంగాదేవి Styling herself as Noor Mobeena, D/o.చంద్రయ్య, W/o.సూరజ్ సింగ్, డో.నెం.2-52-11, 100 బిల్డింగ్స్ సెంటర్, కాకినాడ.
3) బచ్చల భానుమతి Styling herself as Noor Hussaina, D/o. చంద్రయ్య, డో.నెం.2-52-11, 100 బిల్డింగ్స్ సెంటర్, కాకినాడ.
4) బచ్చల నీలిమ Styling herself as Fathima D/o. చంద్రయ్య, డో.నెం. 2-52-11, 100 బిల్డింగ్స్ సెంటర్, కాకినాడ....రెస్పాండెంట్స్

పై నెంబరు అప్పీలులో పైన తెలిపిన 1 నుండి 4 రెస్పాండెంట్లుకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నందున సదరు 1 నుండి 4 రెస్పాండెంట్లు పై కోర్టువారి ఎదుట ది. 19-12-2022 సం॥రం తేదీన పగలు గం. 10-30 ని॥లకు హాజరయ్యి మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల తెలియపర్చుకోవలెను. లేని యెడల మీ పరోక్షమందు తీర్మానించబడునని యిందుమూలముగా తెలియపర్చడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులు ప్రకారం)

ALTAF MOHAMMAD
Kakinada
Dt. 21-11-2022
Advocate for Appellants
Kakinada. Cell: 98480 47860

ప్రజా క్షేమం కోసం ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

ప్రత్యేక పూజలు చేస్తున్న సర్పంచ్ కృష్ణంరాజు దంపతులు

గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని రుద్రాభిషేకంలో పాలుపంచుకున్నట్లు వెలగదుర్రు సర్పంచ్ సాగి పద్మావతి తెలిపారు. కార్తిక మాసం, ఆఖరి సోమవారం కావడంతో మండలంలోని శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. వెలగదుర్రులో అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి ఆలయంలో నిర్వహిం చిన రుద్రాభిషేకంలో సర్పంచ్ సాగి పద్మావతి, కృష్ణంరాజు దంపతులు పాల్గొని పూజలు నిర్వహించారు.

In the Court of the IInd Additional Senior Civil Judge, Kakinada
I.A. No. 272 of 2022
O.S. No. 79 of 2022

Between:
Pasala Varalakshmi ...Petitioner/ Plaintiff
AND
Chekuri Usha Devi ...Respondent/ Defendant

To:
Chekuri Usha Devi, W/o. Sriramamurthy, Aged 62 years, Business, D.No. 5-123/C, Thimmapuram, Kakinada Rural Mandalam, Kakinada.

పై నెంబరు పిటిషన్‌లో రెస్పాండెంటుకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకొనకుండగా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం ది. 07-12-2022వ తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరు అయ్యి మీయొక్క ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల పై పిటిషన్ మీ పరోక్షమున తీర్మానించబడును.

(By Court Order)
D.SUBRAHMANYAM
V.V.V.S.L.KIRAN
M.DHANUNJAYA RAO
Advocates, Kakinada
Cell: 9849715132, 8074176665

In the Court of the IInd Additional Senior Civil Judge, Kakinada
O.S. No. 79 of 2022

Between:
Pasala Varalakshmi ...Plaintiff
AND
Chekuri Usha Devi ...Defendant

To:
Chekuri Usha Devi, W/o. Sriramamurthy, Aged 62 years, Business, D.No. 5-123/C, Thimmapuram, Kakinada Rural Mandalam, Kakinada.

పై నెంబరు దావాలో ప్రతివాదికి శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను తీసుకొనకుండగా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం ది. 07-12-2022వ తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరు అయ్యి మీయొక్క ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.

(By Court Order)
D.SUBRAHMANYAM
V.V.V.S.L.KIRAN
M.DHANUNJAYA RAO
Advocates, Kakinada
Cell: 9849715132, 8074176665

ప్రకటన

మహారాజశ్రీ 2వ అదనపు జుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కం 2వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి, రాజమహేంద్రవరం

I.A. No. 1279/2018 in O.S. No. 546/2018

బిట్వీన్:
అప్పలి వెంకట రాఘవ జగన్‌మోహన్‌రావు ...Petitioner/ Plaintiff
AND
కుంపట్ల మాధవి ...Respondent/Defendant

To:
కుంపట్ల మాధవి, భర్త: ఉమా మహేశ్వరరావు, డోరు నెం. 17-87-3, రథం వీధి, ధవళేశ్వరం.

పైన పేర్కొన్న దావాలో మరియు పై పిటిషన్‌లో మీకు ఎన్నిసార్లు పై కోర్టు నుంచి నోటీసులు పంపినా మీరు తీసుకొనకపోవడము పై కోర్టు వారి ఆర్డర్ ప్రకారము ఈ ప్రకటన చేయడము జరిగినది. అందువలన పై దావా మరియు పిటీషన్ వాయిదా తేదీ అయిన 30-11-2022 మీరు స్వయముగా గాని, మీ లాయరు గారి ద్వారా గాని ఉదయము 10.30 ని॥లకు పై కోర్టులో హాజరై పై దావా మరియు పిటీషన్‌లో మీ అభ్యంతరములు తెలియచేయవలెను. లేనిచో మీ పరోక్షములో వ్యవహారము తీర్మానించబడును.

పి.సూర్యనారాయణమూర్తి
Petitioner/ Plaintiff's Advocate
రాజమండ్రి
20-11-2022 సెల్: 9885665808

తాతపూడి లో ప్రభుత్వ పథకాలు వివరిస్తున్న ఎంఎల్‌సి తోట

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

ప్రజాశక్తి- కపిలేశ్వరపురం

ప్రజాసంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు అన్నారు. గడప..గడపకూ.. మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా సోమవారం తాతపూడిలో అయిన పర్యటించారు. గ్రామంలోని ఇంటింటా పర్యటిస్తూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలు పరిష్కారానికై సంబంధిత అధికారులను ఆదేశించారు. గత మూడు ఏళ్లుగా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు వల్ల ఆయా కుటుంబాలకు కలిగిన లబ్ధిని వివరించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గూటం శ్రావణి, జెడ్‌పిటిసి సభ్యుడు పుట్టపూడి వీరవెంకట సూర్యనారాయణ, ఎంపిపి మేడిశెట్టి సత్యవేణి తదితరులు, పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి బీమా సొమ్ము అందజేత

ప్రజాశక్తి - ఆలమూరు

సాయం అందజేస్తున్న ప్రతినిధులు

బడుగువానిలంకకు చెందిన ఎరుబండి లక్ష్మి ప్రసాద్ ఇటీవల ఆకస్మిక మృతి చెందాడు. బాధిత కుటుంబానికి వైఎస్ఆర్ బీమా ద్వారా రూ.లక్ష రూపాయలు మంజూరయ్యాయి. దీంతో సోమవారం తక్షణ సాయంగా రూ.10 వేలను ప్రసాద్ భార్య రమాజ్యోతికి సర్పంచ్ దూలం వెంకటలక్ష్మి సత్తిబాబు, ఉప సర్పంచ్ పినమాల జ్యోతి తాతాజీ, సొసైటీ చైర్మన్ వీర గంగరాజు, వైసిపి నేతలు కటారి గంగరాజు, నాగిరెడ్డి సాయిబాబు, కార్యదర్శి యు.సుప్రియలు అందజేశారు. అలాగే మిగతా రూ. 90 వేలు నామినీ బ్యాంకు అకౌంట్ కు జమ చేస్తారని వారు తెలిపారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
తూర్పుగోదావరి, కోనసీమ జిల్లాల సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 94432
కాకినాడ, కోనసీమ జిల్లాల సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99189

పవన్ కళ్యాణ్ కు చెక్కు అందజేస్తున్న జనసేన నాయకులు

'నా సేన కోసం- నా వంతు'కు రూ.12 లక్షల విరాళం

ప్రజాశక్తి -అమలాపురం

అమలాపురం జనసేన పార్టీ నాయకులు డిఎంఆర్.శేఖర్ ఆధ్వర్యంలో ఆ పార్టీకి రూ.12 లక్షల విరాళం అందించారు. శేఖర్ దంపతులు రూ.6 లక్షలు, మరో రూ.6 లక్షలు నల్లా శ్రీధర్, యాళ్ల సతీష్, లింగోలు పండు, సలాది రమణ, నూకల రాజా, ఆర్‌డిఎస్.ప్రసాద్, పోలిశెట్టి కన్నా, సత్తి చిన్న, గంగాబత్తుల కిషోర్, వాకపల్లి వేంకటేశ్వరరావు, నల్లా వేంకటేశ్వర రావు, అల్లాడ రవి, కంకిపాటి గోపి కలిసి జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు కార్యక్రమంలో భాగంగా అధ్యక్షులు పవన్ కల్యాణ్ కి హైదరాబాద్ లోని పార్టీ కేంద్ర కార్యాలయంలో అందజేశారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

ప్రజాశక్తి- కపిలేశ్వరపురం

మండలంలోని పలు గ్రామాల్లో పలువురు ఇటీవల మృతి చెందారు. మృతుల కుటుంబ సభ్యులను ఎంఎల్ఎ వేగుళ్ళ జోగేశ్వరరావు సోమవారం పరామర్శించారు. కపిలేశ్వరపురంలో కామిన రామకృష్ణ కుటుంబ సభ్యులను, కూళ్ల సావిత్రి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మాచరలో వరసాల సరోజినీ కుటుంబ సభ్యులను, రాకరపు పట్టాభిరామయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

అగ్నిప్రమాద బాధితులకు సాయం

ప్రజాశక్తి - ఆలమూరు

జొన్నాడకు చెందిన మోరంపుడి సాయి దంపతులు అగ్ని ప్రమాదంలో నిరాశ్రయులయ్యారు. బాధితులకు తన వంతు సాయంగా రూ. 5 వేలు, నిత్యావసర సరుకులు వారికి నియోజక వర్గ జనసేన ఇంఛార్జి బండారు శ్రీనివాస్ అందజేశారు. కార్యక్రమంలో జనసేన గ్రామ అధ్యక్షుడు చింతలపూడి శ్రీనువాసు, చెల్లే ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

దంగేటి రాంబాబు అరెస్టుకు డిమాండ్

ప్రజాశక్తి -అమలాపురం

దీక్ష శిబిరంలో పాల్గొన్న నాయకులు

చల్లపల్లి పంచాయతీ కార్యదర్శి ఎస్టీ మహిళా ఉద్యోగిని రొడ్డ భవాని మృతికి కారకులైన వైసిపి నాయకుడు దంగేటి రాంబాబు ను అరెస్టు చేయాలని పలువురు డిమాండ్ చేశారు. భవాని న్యాయ పోరాట సమితి ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు 81వరోజుకి చేరుకున్నాయి. రాంబాబు అరెస్ట్ అయ్యేవరకు భవాని న్యాయపోరాటానికి దళిత యువత అండగా ఉంటుందన్నారు. దీక్ష లో పరమట బీమా మహేష్, పొలమూరి సురేష్, ములపర్తి రవి, జాషువా, మెరిమల్లె శివ, విసికె పార్టీ జిల్లా అధ్యక్షులు బొంతు రమణ తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌బికెల్లో ధాన్యాన్ని విక్రయించాలి

ప్రజాశక్తి -అమలాపురం రూరల్

జెండా ఊపి ప్రారంభిస్తున్న సర్పంచ్

రైతులు తాము పండించిన ధాన్యాన్ని రైతు భరోసా కేంద్రాల ద్వారా విక్రయించి ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరను పొందాలని అమలాపురం తహశీల్దార్ పల్లవి అన్నారు. సోమవారం అమలాపురం మండలం రెడ్డిపల్లి గ్రామంలో రైతుల నుంచి ధాన్యం కొనుగోలు కార్యక్రమాన్ని సర్పంచ్ కరాటం ప్రసన్న ప్రవీణ్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని ట్రాక్టర్లలో ఎగుమతి చేసి కొనుగోలు కేంద్రాలకు దిగుమతి చేశారు. కార్యక్రమంలో ఎఒ కడలి ధర్మ ప్రసాద్, గ్రామ వ్యవసాయ అసిస్టెంట్ వెంకటలక్ష్మి, విఆర్ఒ గంధం దొరబాబు, రేలంగి వీర్రాజు, రేలంగి ఆదియ్య, రేలంగి వెంకన్న, చింతపల్లి జ్యోతి, గుర్రం ధర్మరాజు, కరాటం వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నిత్యాన్నదాన ట్రస్టుకు విరాళం

ప్రజాశక్తి-ఐ పోలవరం

మండలంలోని మురమళ్ళ గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న వీరేశ్వరస్వామి నిత్యాన్నదాన ట్రస్ట్‌కి యాత్రికులు సోమవారం విరాళాలు అందజేశారు. కాకినాడ జిల్లా కరప మండలం వేలంగి గ్రామానికి చెందిన మన్యం వీర్రాజమ్మ పేరు మీద రూ.50 వేలు, ఐ.పోలవరం మండలం ఎదుర్లంక గ్రామానికి చెందిన వేగ్నేశ్న సత్యనారాయణ రాజు,రూ 10.116 ఇఒ మాచిరాజు లక్ష్మీనారాయణ కు అందజేశారు. ఈ సందర్భంగా దాతలను ఆలయ చైర్మన్ పెన్మత్స వాసురాజు అభినందించారు. తొలుత దాతలను ఆలయ మర్యాదలతో ప్రత్యేక దర్శనం ప్రసాదం, శేషవస్త్రం, చిత్రపటం అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు ఉండి కార్తీక్ పాల్గొన్నారు.

NAME CHANGE

In my PASSPORT(No:J9211943) My Name was wrongly mentioned as BATCHU SWAMI VENKATA VINAY AKHIL instead of BATCHU SWAMY VENKATA VINAY AKHIL as mentioned in my SSC, AADHAR, PAN &Other Documents.

So My Correct Name is BATCHU SWAMY VENKATA VINAY AKHIL. This is for all Records.

మహారాజశ్రీ 5వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
M.V.O.P. No. 433/2021

Between:
Bonagiri Sarayu ...Petitioner
(being minor rep. by her next friend and Natural guardian mother B.Sravani)
AND
Chitturi Srinu and Others ...Respondents

R-1: Chitturi Srinu, S/o. Venkatarao, Hindu, aged 33 years, R/o. Dr.No. 18-13-7, Ayodyarampuram, Samalkota, Driver of Lorry bearing No. AP05 TT 5289.
R-2: Karri Siva Prasad, S/o. Nageswara Rao, Hindu, aged 40 years, R/o. Dr.No. 18-9-111, Gandhi Nagar, Samalkot, AP, Owner of Lorry bearing No. AP05 TT 5289.

పై నంబరు M.V.O.P. లో రెస్పాండెంట్స్ అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున ది. 30-11-2022 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

రాజమండ్రి
21-11-22
బి.మహేష్‌కుమార్
అడ్వకేటు, రాజమండ్రి